ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
ఆదివారం, సెప్టెంబర్, 13,2026
పేజీలు : 8

## ఉల్లికి మళ్లీ రెక్కలు!

హైదరాబాద్: ఉల్లి ఉలికిపాటుకు గురిచేస్తోంది. ధరల ఘాటు కన్నీళు పెట్టిస్తోంది. జూలైలో కిలో రూ.20 ఉండగా.. ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో రూ.60 నుంచి 70 వరకు పలుకుతోంది. కాలనీల్లో రూ.80-- 90 వరకు అమ్ముతున్నారు. దీంతో కూరల్లో ఉల్లి వాడాలంటేనే వణుకు పుట్టించే పరిస్థితి నెలకొందని గృహిణులు చెబుతున్నారు. లెక్కేసుకుని మరీ కొంటున్నామని అంటున్నారు. హోటళ్లు, కేటరింగ్ వాళ్లు టిఫిన్లు, భోజనాల్లో ఉల్లి వాడకం తగ్గించడం గమనార్హం. ఉల్లి ధరల పెరుగుదలకు ప్రధాన కారణం సరఫరా తగ్గిపోవడమే. మలక్‌పేట మార్కెట్‌కు గతంలో ప్రతిరోజూ సుమారు 25 వేల బస్తాలు వచ్చేవి. ప్రస్తుతం 15 వేలకు పడిపోయాయి.

## కక్షిదారుల ఇరుపక్షాల సమన్వయ నిర్ణయంతో
# కేసులు పరిష్కారానికి లోక్ అదాలత్ కార్యక్రమం

### కక్షిదారులు రాజీ మార్గాన్ని ఎంచుకోవడమే రాజమార్గం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.మురళీ మోహన్

మహబూబాబాద్ జిల్లా బ్యూరో కొమ్మనబోయిన యాకయ్య సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్): కక్షిదారులు ఇరు పక్షాల సమన్వయ నిర్ణయంతో కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని... కక్షిదారులు రాజీమార్గాన్ని ఎంచుకోవడమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే మురళీ మోహన్ అన్నారు. మహబూ బాబాద్ జిల్లా న్యాయస్థానం సముదాయం ఆవరణలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి శ్రీమతి స్వాతి మురారి అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళీమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జిల్లా న్యాయ మూర్తి కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థపై ప్రజలకున్న భారాన్ని తగ్గించడంతో పాటు, కేసులను త్వరితగతిన, పరస్పర అంగీకారంతో పరిష్కరించే లక్ష్యంతో ఈ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామన్నా రు.లోక్ అదాలత్ ద్వారా వివాదాలను ఖర్చు లేకుండా, ఇరుపక్షాలు స్వయంగా తామే పరస్పర అంగీకారంతో నిబంధనలు మరియు షరతులు వ్రాసుకుని వివాదాన్ని పరిష్కరించే అవకాశం కల్పించబడుతుందన్నారు. వివిధ బెంచ్‌ల ఏర్పాటుతో పెద్ద సంఖ్యలో కేసులను పరిష్కరించే దిశగా ఏర్పాట్లు చేసినట్లు అయన వివరించారు. అనంతరం సంస్థ కార్యదర్శి స్వాతి మురారి మాట్లాడుతూ న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, బ్యాంకు రికవరీ, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ క్లెయిమ్స్, కుటుంబ తగాదాలు వంటి కేసులను ఇరు పక్షాల



మధ్య రాజీ ద్వారా పరిష్కరించేందుకు లోక్ అదాలత్‌లు దోహదపడతాయని, సీనియర్ సివిల్ జడ్జి శాలిని షాకెల్లి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ అరవపల్లి కృష్ణ తేజ, డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతి రావు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మామిడాల సత్యనారాయణ, ప్రభుత్వ న్యాయవాది టి నగేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె వెంకటయ్య, న్యాయవాదులు, కక్షిదారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమ్‌నగర్ డివిజన్‌లో
## కాంగ్రెస్ జెండా ఎగర వేస్తాం : ఠాగూర్ అరుణ్ సింగ్

మల్కాజిగిరి, సెప్టెంబర్ 12, (ప్రజాదర్బార్): వచ్చే గ్రేటర్ ఎన్నికల్లో మల్కాజిగిరి మున్సి పల్ సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్‌పై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రానున్న కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డివిజన్‌లో పార్టీ బలోపేతంపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కసరత్తు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎట్టి పరిస్థితిల్లోనూ ఈసారి గౌతమ్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా డివిజన్‌లో వివిధ రంగాల్లో ప్రభావం ఉన్న నాయకులు, వ్యాపారవేత్తలు, సీనియర్ నేతలతో మంత నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. మైనంపల్లి ఆధ్వర్యంలో గౌతమ్ నగర్‌కు చెందిన ఠాగూ ర్ అరుణ్ సింగ్‌తో పాటు పలువురు నాయ కులు కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు స్థానికంగా జోరుగా ప్రచారం జరుగుతోంది. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇస్తే గౌతమ్ నగర్ డివిజన్ నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించి, మైనంపల్లి హనుమంతరావుకు కానుకగా అందిస్తానని ఠాగూర్ అరుణ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. దీంతో గౌతమ్ నగర్ డివిజన్ లో రాబోయే గ్రేటర్ ఎన్నికలపై మరింత



ఆసక్తి పెరిగింది. మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన సన్నిహితుల సమావేశంలో అరుణ్ సింగ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ప్రశంసలు కురిపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందుతున్నారని ఆయన చెప్పారు. అలాగే, మల్కాజిగిరి నియోజక వర్గంలో కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న పలు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన ఘనత, ముఖ్యంగా గౌతంనగర్ డివిజన్ అభివృద్ధిలో రూపు రేఖలు మార్చారంటే ఆ క్రెడిట్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావుకే దక్కుతుందని ఆయన తెలిపారు. గౌతమ్ నగర్, మిర్జాల్‌గూడ డివిజన్ల పరిధి లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న కృషి నిజంగా అభినందనీయ మన్నారు. ఈసారి ఈ రెండు డివిజన్ లతో పాటు మల్కాజిగిరిలోని అన్ని డివిజన్ లలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## విదేశీ మారక నిల్వల్లో భారత్ సరికొత్త రికార్డు.. ప్రపంచంలోనే నాలుగో స్థానానికి!

భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరో కీలక మైలురాయిని అందుకుంది. ఆర్బీఐ చేపట్టిన ప్రత్యేక పథకం కారణంగా దేశంలోకి డాలర్ల ప్రవాహం రికార్డు స్థాయిలో పెరగడంతో, విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్ రిజర్వ్) ఆల్-టైమ్ గరిష్ఠానికి చేరాయి. దీంతో ఫారెక్స్ నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యాను అధిగమించి భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థానానికి ఎగబాకింది. 'బ్లూమ్‌బర్గ్' డేటా ప్రకారం.. సెప్టెంబర్ 4తో ముగిసిన వారంలో భారత ఫారెక్స్ నిల్వలు ఏకంగా 44.9 బిలియన్ డాలర్లు పెరిగి, 785.7 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 75,07,796 కోట్లు) రికార్డు స్థాయికి చేరాయి. ఈ భారీ పెరుగుదలతో ఇప్పటివరకు నాలుగో స్థానంలో ఉన్న రష్యాను భారత్ వెనక్కి నెట్టింది. ప్రస్తుతం ఈ జాబితాలో చైనా, జపాన్, స్విట్జర్లాండ్ మాత్రమే భారత్ కంటే ముందున్నాయి. ఆర్బీఐ ఈ ఏడాది జూన్ 8న ప్రవేశపెట్టిన ఫారెన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (బ్యాంక్) డిపాజిట్ల స్పెషల్ స్వాప్ పథకానికి అనూహ్య స్పందన లభించడమే ఈ డాలర్ల వరదకు ప్రధాన కారణంగా నిలిచింది.

# జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి




రంగారెడ్డి జిల్లా బ్యూరో 12 సెప్టెంబర్ (ప్రజాదర్బార్) :- తిమ్మాపూర్ సమీపంలోని ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గుర్తుతెలియ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. దీనితో తీవ్రస్థాయిలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.వాహనాలు వరుసకట్టి నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. గంటల తరబడి వాహనాలు కదలకపోవడంతో గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, వాహనాలను క్రమబద్ధీకరించి మార్గాన్ని సుగమం చేసేందుకు చర్యలు చేపట్టారు. సంబంధిత ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

# కన్నుల పండువగా అఖండ జ్యోతి కార్యక్రమం.

బోథ్ ప్రజాదర్బార్ సెప్టెంబర్ 12 శ్రావణ మాసం చల్లని గాలులు, తెల్లవారుజామున కురిసే మంచు బిందువుల మధ్య ఆలయం నుంచి వెలువడిన ‘శబరి మాత’ నామస్మరణలు భక్తుల గుండెల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపాయి. గత 30 రోజులుగా గ్రామంలో వెలుగుతున్న అఖండ జ్యోతి భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శబరి మాత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు,భజనలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి భజనలు, నామస్మరణలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. శ్రావణ మాసం ప్రారంభం నుంచి భక్తులు ప్రతిరోజూ ఆలయానికి చేరుకుని శబరి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కష్టాలు తొలగాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. అఖండ జ్యోతి వెలుగుల మధ్య నిర్వహించిన ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ భక్తి కార్యక్రమాల్లో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తుల రాకతో సందడిగా మారింది. 30 రోజుల పాటు కొనసాగిన శబరి మాత ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల్లో భక్తిభావాన్ని మరింత పెంచగా, కన్నుట్టి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన భూతాయి (కే) ఇతర గ్రామ సర్పంచ్ లు కండువా కప్పిన మాజీ ఎంపీ సోయం బాపూరావు



ఆదిలాబాద్ ప్రతినిధి, ప్రజాదర్బార్ సెప్టెంబర్12 ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ,రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు క్యాంపు కార్యాలయంలో శనివారం బజార్ హత్నూర్ మండలంలోని భూతాయి కే గ్రామ సర్పంచ్ మడవి జైతు, గిర్నయి గ్రామ సర్పంచ్ పెందూర్ అరవింద్,ధర్మపురి సర్పంచ్ ఆర్కా యాదవ్, కుమ్ర మారుతీ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా లు వేసి కాంగ్రెస్ పార్టీలో సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను తమ తమ గ్రామాల్లో ప్రజల వద్దకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చెయ్యాలని సూచించారు.గత దీ=చా పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలకు చేసిందేమి లేదని, వెయ్యి రోజుల్లో ప్రజా ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు,ఉచిత విద్యుత్, రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చి పేద ప్రజలను రైతులకు ఆదుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్క కార్యకర్త ఇవన్నిటిని ప్రజల వద్దకు తీసుకెళ్లి మరోసారి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేల సైనికుల్లా పనిచేయాలని సూచించారు,కార్యక్రమంలో పాల్గొన్నజిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ బొడ్డు గంగ రెడ్డి, మైనారిటీ సీనియర్ నాయకులు మొహమ్మద్, పెందూర్ పృథ్వీరాజ్ తదితరు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంను దర్శించుకున్న అరకు ఎంపీ, మాజీ ఎమ్మెల్యే



భద్రాచలం సెప్టెంబర్ 12 ప్రజా దర్బార్ భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ షిరిడీ సాయి బాబా ఆలయా న్ని అరకు వైఎస్సార్సీపీ ఎంపీ గుమ్మ తనుజా రాణి, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శనివారం ఉదయం దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న వారిని ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆది నారాయణ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సాయిబాబా సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిం చుకున్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో కొద్దిసేపు గడిపి,ఆలయ విశేషాలను అడిగి తెలుసు కున్నారు.ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సాయిబాబా ఆలయ విశిష్టత, నిత్యం నిర్వహించే పూజా కార్యక్రమాలు, భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు.ఎంపీ గుమ్మ తనుజా రాణి, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సాయిబాబా దర్శనానికి రావడంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. పలువురు భక్తులు వారిని కలిసి అభివాదం చేశారు. దర్శనం అనంతరం వారు సాయిబాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి గొర్ల వెంకటే శ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఆకెళ్ళ శ్రీరామ్ శర్మ ప్రముఖ సమాజ సేవకుడు కదాలి నాగరాజు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా నిర్మించారు.. గాలికి వదిలేశారు

మంగపేట, సెప్టెంబర్ 12 (ప్రజా దర్బార్):ములుగు జిల్లా మంగపేట మండలంలో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన బస్టాండ్, బస్సు షెల్టర్లు ప్రయాణికులకు ఉపయోగపడకుండా అసంపూర్తిగా నిలిచిపోయాయి.రాజుపేట,మల్లూరు,తిమ్మంపేట, బోర్ నరసాపురం సహా పలు గ్రామాల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన షెల్టర్లు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరి కబ్జాదారులకు నిలయంగా మారాయి.మంగపేట ఎంపీడీఓ కార్యాలయం పక్కన డీఎంఎఫ్టీ నిధులు రూ.52 లక్షలతో 2024 అక్టోబర్ 3న మంత్రి సీతక్క శంకుస్థాపన చేసిన నూతన బస్టాండ్ పనులు ఆరు నెలల్లో పూర్తి కావాల్సి ఉంది.బిల్లులు రాలేదంటూ కాంట్రాక్టర్ మొక్కుబడిగా పనులు చేసి మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయాడు. మేడారం జాతరలోపు పూర్తి చేయాలన్న మంత్రి, ఆర్టీసీ ఎండీ ఆదేశాలను సైతం ధిక్కరించాడు.పోలీస్ స్టేషన్ ఎదుట నిర్మించిన షెల్టర్లో పారిశుద్ధ్యం, మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు, గ్రామపంచాయతీలు పట్టించుకోకపోవడంతో నిత్యం రద్దీగా ఉండే మండల కేంద్రంలో నీడ కూడా లేక వ్యాపార సముదాయాల వద్ద తలదాచుకోవాల్సిన దుస్థితి నెలకొంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అసంపూర్తి బస్టాండ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, పాత షెల్టర్లకు మరమ్మతులు చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఏమ్మెల్యే నిధులతో ఎస్సి కమ్యూనిటీ భవన ప్రారంభం.



కొత్తూరు, సెప్టెంబర్ 12 (ప్రజా దర్బార్ ):కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో సర్పంచ్ బాసు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవణం శనివారం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ బాసు నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధులు 10 లక్షల రూపాయలతో భవనం నిర్మించబడిందని దళిత వర్గాల ఐక్యత కోసం, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారాలతో సమావేశాల కోసం నిర్మించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్య వార్డు మెంబర్స్ ఖయ్యూం ఖాన్, పిప్పల్ల గణేష్, కిషన్ నాయక్, బ్యాగరి మల్లేష్ ,వెంకట్ నాయక్, గుండమ్మని నరసింహ, మాజీ ఎంపిటిసి రాశుల జంగయ్య , గ్రామ పెద్దలు , ఎర్రోళ్ల జంగయ్య , పాషా, దొబ్బల పెద్ద మైసయ్య ,గుండమ్మని కుమార్, కమ్మరి జనార్ధన్ చారి, మోడీ మల్లేష్, దొబ్బల భీమయ్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# కామ్రేడ్ సీతారాం ఏచూరి 2 వర్ధంతిని జయప్రదం చేద్దాం

## రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్



ప్రజాదర్బార్. సెప్టెంబర్. 12. మహేశ్వరం.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని తుక్కుగూడ మున్సిపాలిటీ చౌరస్తాలో కాంగ్రెస్ సీతారామరాజు రెండవ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించాడు కాంగ్రెస్ సీతారాం ఏచూరి భారతదేశానికి చెందిన ప్రముఖ నాయకుడు పార్లమెంట్ మరియు మార్క్సిస్టు ఆలోచన కలవాడు ఆయన 12 ఆగస్టు 1952న చెన్నైలో జన్మించాడు ఆయన హైదరాబాదులో పాఠశాల విద్యలు అభ్యసించి ఢిల్లీలో సైన్స్ స్టీఫెన్ కళా శాలలో ఆర్థిక శాస్త్రం చదివాడు అనంతరం జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో జే.ఎన్.యు. ఆర్థిక శాస్త్రంలో మాస్టర్ చేశారు తర్వాత 1974లో విద్యార్థి ఉద్యమంలో చేరి ఎస్ఎఫ్ఐ లో చురుకుగా పనిచేశారు అన్ని రాజకీయాలలో చిలుకైన అ టువంటి. నాయకుడు అయన 12 సెప్టెంబర్ 2024న 74 ఏం డ్ల వయసులో న్యూఢిల్లీలో మరణించాడు ఆయన మరణం అనంతరం ఆయన శరీరాన్ని వైద్య పరిశోధన కోసంఎాఇఐఎం కు దానం చేశారు ఆయనను స్మరిస్తూ ఆయన వర్ధంతి సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలి టీలోని చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమా లవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మన్న ప్రకాష్ కరత్. మరియు మహేశ్వరం మండల్ సిపిఎం మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

## మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి 7 50 కోట్ల నిధులు మంజూరు.




ఆర్మూర్ సెప్టెంబర్ 12 (ప్రజా దర్బార్ )ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలభిషేకం చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు పాలభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి 7.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ గోనె లహరి రఘు, మాట్లాడుతూ, ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి మహర్దశ పట్టిందన్నారు. నిధులు మంజూరు చేయడంతో నూతన భవన నిర్మాణానికి త్వరలో నిర్మాణ పనులు చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు నిరాజనాన్ని పలుకుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం ,అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రికి సీతక్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అధికార ప్రతినిధి సుదర్శన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి,లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, మాజీ పిసిసి కార్యదర్శి ఖాందేశ్ శ్రీనివాస్, రవి గౌడ్, సడక్ వినోద్, కోడిగల మల్లయ్య, నవీన్, గంగులి గౌడ్, సర్వే నవీన్, సల్మాన్ భూపేందర్, కాంగ్రెస్ నాయకులు చిట్టి రెడ్డి, మారుతి రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ కూరగాయలతో సంపూర్ణ ఆరోగ్యం

ములుగు, సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్):జిల్లాలోని ఎస్టి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ మాసంలో భాగంగా పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ ఏ. లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతూ స్థానికంగా లభించే సీజనల్ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవడం మంచిదని, జంక్ ఫుడ్, చిరుతిళ్లకు దూరంగా ఉండాలని, వాటివల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.ఎన్ హెచ్ ఈ డే లో భాగంగా గర్భిణీలకు, పిల్లలకు టీకాలు వేయడంతో పాటు 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నర్సమ్మ, ఆశాలు రజిని, కేత, గర్భిణీలు, పిల్లలు, మహిళలు, పురుషులు పాల్గొన్నారు.



# కవిత ఆ వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారా

హైదరాబాద్: తెలంగాణా రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వైఖరి ఆమె రాజకీయ ధోరణి ప్రత్యర్థులను ఎంచుకునే విధానం అదే సమయంలో ఆమె చేస్తున్న విమర్శలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆమె తన సొంత కష్టాలను జనంలో పెడుతూ కన్నీరు పెడుతున్నారు. ఆమె తనను బీఆర్ఎస్ ఎందుకు సస్పెండ్ చేసింది అని ప్రశ్నిస్తున్నారు. తండ్రి కేసీఆర్ కి తనకు మధ్య చిచ్చు పెట్టారంటూ కొందరు నేతల మీద విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేకించి రెడ్లను ఆమె టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. ఆమె ఎందుకు ఈ విధానాన్ని ఎంచుకున్నారు అన్నదే ఇపుడు సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. సోషల్ మీడియా కోసమా : ఇదిలా ఉంటే కల్వకుంట్ల కవిత సోషల్ మీడియాలో ప్రచారం కోసం మాట్లాడుతున్నారు అన్న చర్చ సాగుతోంది. ఆమె ఏమి మాట్లాడాలనుకుంటున్నారు, ఏమి మాట్లాడుతున్నారు అన్నది అర్థం కావడం లేదని అంటున్నారు. ఆమె మాటలు ఆమె చేస్తున్న వ్యాఖ్యల మీద బయట ఇదే డిస్కషన్ అవుతోంది. కవిత ఎంపీగా చేశారు, ఎమ్మెల్సీగా చేశారు, కానీ ఆమె చేస్తున్న విమర్శలు కానీ రాజకీయ వ్యాఖ్యానాలు కానీ పరిణితి లేకుండానే చేస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆమె ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తారో కూడా అర్థం కావడం లేదని అంటున్నారు. ఒక రోజు ఆమె హరీష్ రావు మీద ఘాటు అయిన విమర్శలు చేస్తారు. ఆ మరుసటి రోజు హరీష్ రావుని క్షమిస్తాను అంటారు, ఆ వెంటనే మరో నేత మీద మండిపడతారు, ఇలా ఆమె చేస్తున్న విమర్శలకు విలువ ఉంటుందా అన్న చర్చ సాగుతోంది. ఇక కవిత హరీష్ రావుని తిడుతూ ఒక రోజు స్టేట్మెంట్ ఇస్తారు, ఆ మరుసటి రోజే సంతోష్ రావుని ఘాటుగా విమర్శిస్తారు. వీళ్లే నన్ను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించారు అని ఆమె అంటారు, ఇదంతా సోషల్ మీడియాలో మైలేజ్ కోసం ఆమె ఇలా మాట్లాడుతున్నారు అని అంటున్నారు. అయినా సరే ఆమె అనుకున్న మైలేజ్ రావడం లేదని కూడా వినిపిస్తోంది. తాజాగా ఆమె నిజామాబాద్ మీటింగులో మాట్లాడుతూ తాను హరీష్ రావుని సంతోష్ రావుని క్షమిస్తానేమో కానీ ప్రశాంత్ రెడ్డిని అసలు క్షమించను అంటూ హాట్ కామెంట్స్ చేశారు. దీంతో ఆమె బాధ ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదని అంటున్నారు. కవిత మాట్లాడుతున్నది చూస్తే ఫక్తు ఫ్యామిలీ పంచాయతీగానే ఉంది. ఆమె బీఆర్ఎస్ నుంచి ఆ మధ్యన సస్పెండ్ అయ్యారు. ఈ రోజుకీ ఆమె అదే మాట మాట్లాడుతున్నారు. ఇదంతా జనంలో సానుభూతి కోసమే అని అంటున్నారు.

# కార్డన్ అండ్ సర్చ్ తనిఖీలో 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



మరిపెడ ప్రజా దర్బార్ సెప్టెంబర్ 12:–మహబూబాబాద్ జిల్లా మరిపెడ సర్కిల్ పరిధిలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆదివారం తెల్లవారుజామున నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శభరీష్ ఐపీస్ ఆదేశాల మేరకు సీఐ ఎల్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గుర్రప్పతండా లచ్చుతండా తండా ధర్మారం గ్రామాల్లో అనుమానాస్పద ఇళ్లు వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 2 కార్లు 2 బైక్‌లను సీజ్ చేశారు. అలాగే 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల నాటుసారాను సీజ్ చేసి కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. తనిఖీల్లో పలువురు ఎస్సైలు, ఎస్ఐ గంద్ర సతీష్ , ఎస్సై మైబూబి, శిరోల్ ఎస్ఐ సంతోష్, చిన్నగూడూరు ఎస్ఐ కుశకుమార్, ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తోపాటు సుమారు 40 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి.
## --రామాయంపేట సిఐ.సైదా నాయక్ చిన్న శంకరంపేట ఎస్సై శివానందం

చిన్న శంకరంపేట (ప్రజాదర్బార్) సెప్టెంబర్ 12 మెదక్ జిల్లా. చిన్నశంకరంపేటవినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని పీస్ కమిటీ సమావేశంలో రామాయంపేట సిఐ. సైదా నాయక్ సూచించారు. శనివారం శంకరంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయకుని మండపాల నిర్వాహకులతో స్థానిక ఎస్సై శివానందం నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో తాసిల్దార్ మాలతీ, ఎస్సై శివానందం మాట్లాడుతూ మండపాలను నిర్వహించే పూర్తి బాధ్యత నిర్వాహకులదే అన్నారు. ముందస్తుగా మండపాలకు అనుమతి తీసుకోవాలన్నారు. మండపాల వద్ద పెద్దపెద్ద శబ్దాలతో డీజే బాక్సులు పెట్టరాదని భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. మండపాల వద్ద మత్తు పదార్థాలు తీసుకోరాదని పేకాట ఆడరాదని




ఇలాంటి అసంఘటిత కార్యక్రమాలకు పాలు పడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు మండపాల ఏర్పాటుకు అనుమతితప్పనిసరిని, విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు డీజేలను వినియోగించవద్దని, నిమజ్జనం,ఊరేగింపులో అసభ్యకర నృత్యాలు చేయరాదని, శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సమావేశంలో సర్పంచులు కంజర్ల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ భాను ప్రసాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు డాక్టరు. హలవత్ మోహన్ నాయక్, నాయిని ప్రవీణ్ కుమార్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు

# వినాయక మండపాలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి
## డీజేలు, భారీ శబ్దాలకు అనుమతి లేదు.. ఎస్సై విజయ్ సింహారెడ్డి

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్):– వినాయక చవితి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించదలచిన కమిటీ నెంబర్ లు తప్పనిసరిగా పోలీసుశాఖ నుంచి అనుమతి పొందాలని ఎస్సై విజయ్ సింహారెడ్డి తెలిపారు. మండపాల ఏర్పాటు, కమిటీ సభ్యుల వివరాలు, విగ్రహం ఎత్తు, ప్రతిష్ఠాపన తేదీ, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం తదితర పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడంలో ఇబ్బందులు ఉంటే అన్నపురెడ్డిపల్లి పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మండపాలను ఏర్పాటు చేసేటప్పుడు రహదారులు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రదేశాలకు ఆటంకం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తుల వాహనాల కోసం మండపానికి దూరంగా నిర్దేశిత ప్రదేశాల్లో పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండప కమిటీ సభ్యులు, బాధ్యులు, వారి ఫోన్ నంబర్లతో కూడిన ఫ్లెక్సీని మండపం వద్ద ఏర్పాటు చేయాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, భారీ వర్షాల నేపథ్యంలో షార్ట్‌స ర్క్యూట్‌లు జరగకుండా నాణ్యమైన విద్యుత్ ఏర్పాట్లు, మండప నిర్మాణం చేపట్టాలని సూచించారు. రాత్రి సమయంలో మండపాల వద్ద కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండేలా చూసుకోవాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ శబ్దంతో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. లౌడ్‌స్పీకర్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే మండప నిర్వాహకులతో పాటు డీజే యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండపాల వద్ద టపాకాయలు, మందుగుండు సామగ్రి నిల్వ చేయరాదని, విద్యుత్ సరఫరా నిలిచిన సమయంలో ఉపయోగించేందుకు ఎమర్జెన్సీ ల్యాంపులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఇసుక బస్తాలు, నీటి డ్రమ్ములు, బకెట్లలో నీటిని సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. మండపాల



వద్ద లక్కీ లాటరీలు, బలవంతపు చందాలు, మత్తు పదార్థాల సేవనం, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. రాత్రి వేళ తనిఖీలకు వచ్చే పోలీసు అధికారులకు మండప వాలంటీర్లు సహకరించాలని ఎస్సై కోరారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఎస్సై విజయ్ సింహారెడ్డి కోరారు.

# లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చేవెళ్ల, సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్): స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా కోపిన్ బియ్యం లబ్ది పొందవచ్చునని గ్రామ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అన్నారు. చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉందన్నారు. రావులపల్లి గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వార్డు సభ్యులు మల్లేశ్వరి హనుమం త్‌గౌడ్, జ్యోతి వెంకటేశ్, జైపాల్‌రెడ్డి,కుమ్మరి గోపాల్, ఎం.రమేశ్,ఎస్.నర్సింహులు, జి.కుమార్,గ్రామ పెద్దలు, లబ్ధిదారులు,యువకులు, నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.





# ఆయిల్ పామ్ కు డబుల్ బొనంజా

ఖమ్మం, : ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల పంట పండింది. ఆయిల్ పామ్ గెలల ధరలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. టన్ను గెలల ధర రూ. 24,025కు పెరిగింది. దేశంలో ఆయిల్ పామ్ సాగు చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధర ఇదేనని అధికారులు తెలిపారు. దీంతో ఆయిల్ పామ్ రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జూలై నెలలో టన్ను గెలలకు రూ. 23,783 ధర అమలులో ఉండగా.. ఆగస్టు చివరి నాటికి మరో రూ. 242 పెరిగి రూ. 24,025కు చేరింది. పెరిగిన ధరను ఆగస్టు నెలకు వర్తింపజేయనున్నట్లు టీజీ ఆయిల్‌ఫెడ్ జీఎం సుధాకర్ రెడ్డి వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్లలో పామాయిల్ ధరల కదలికలు, ఉత్పత్తి పరిస్థితులు తదితర అంశాల ప్రభావంతో గెలల ధరల్లో మార్పులు చోటుచేసుకుంటుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇక గెలల ధర పెరగడమే కాకుండా రైతులకు చెల్లింపుల విషయంలోనూ ఆయిల్‌ఫెడ్ కీలక మైలురాయిని చేరింది. ఆగస్టు నెలలో గతంలో ఎన్నడూ లేనంతగా సుమారు రూ. 175 కోట్లను ఆయిల్ పామ్ రైతులకు చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ఒకే నెలలో ఇంత భారీ మొత్తాన్ని రైతులకు చెల్లించడం సంస్థ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిందన్నారు. ఆయిల్ పామ్ పంటకు సాధారణ పంటలతో పోలిస్తే దీర్ఘకాలిక పెట్టుబడి, నిర్వహణ అవసరమైనప్పటికీ.. గెలల ధరలు మెరుగ్గా ఉంటే రైతులకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రికార్డు ధర నమోదవడం వల్ల సాగు విస్తీర్ణం పెంచుకోవాలనుకునే రైతుల్లోనూ ఆసక్తి పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ రంగ నిపుణులు భావిస్తున్నారు. తెలంగాణలో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహక చర్యలు చేపడుతోంది. నీటి వసతి, నాట్లకు సంబంధించిన సహాయం, డ్రిప్ వంటి మౌలిక సదుపాయాలతో పాటు మార్కెటింగ్, ప్రాసెసింగ్ వ్యవస్థలను అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. పామాయిల్ దిగుమతులపై దేశం ఆధారపడటాన్ని తగ్గించడం,

# చింతల్ గణేష్ ఆగమన్ కార్యక్రమంలో నర్సారెడ్డి భూపతిరెడ్డి.



కుత్బుల్లాపూర్. సెప్టెంబర్ 12. ప్రజాదర్బార్. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మరియు వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన చింతల్ గణేష్ ఆగమన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖాజా భాయ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, రంగారెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలీల్ ఖాన్, గణేష్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ, దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, పద్మనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాజేందర్ రెడ్డి, బండారి లేఔట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసు వరగాని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గడ్డమీది భరత్ గౌడ్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్ల విజయ్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి అరుణ్ రెడ్డి, బత్తుల చిరంజీవి మరియు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌పై నుంచి జారిపడి బాలుడు మృతి

సూర్యాపేట జిల్లా/ నాగారం ప్రజా దర్బార్ (సెప్టెంబర్ 12)ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి జారిపడి బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శాంతిగర్ శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన షేక్.కమాల్--సైదాబి దంపతులకు షేక్.అక్బర్, షేక్ అన్వర్ ఇద్దరు కుమారులు. వీరిలో చిన్న కుమారుడైన షేక్. అన్వర్ (15) మధ్యాహ్నం సమయంలో ట్రాక్టర్ పని నిమిత్తం ట్రాక్టర్‌లో రాయిని లోడ్ చేసేందుకు వెళుతున్నాడు. రాయి లోడింగ్ చేసే క్రమంలో మృతుడు అన్వర్ ట్రాక్టర్ ఇంజన్‌కు ట్రాక్కుకు మధ్యలో ఇనుప కడ్డీపై నిలబడి వెళుతుండటంతో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో అన్వర్ పై నుంచి ట్రాక్టర్ తొట్టి వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం అతడికి చికిత్స నిమిత్తం సూర్యాపేటకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాలుడి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# పోషణ విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

## టిబి పోషణ కిట్ల పంపిణీ చేసిన హన్మకొండ డిఎంహెచ్వో అప్పయ్య

హన్మకొండ ప్రజాదర్బార్ సెప్టెంబర్12:టిబి పేషంట్స్ చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని మానసికంగా ధైర్యంగా ఉండాలని హనుమకొండ జిల్లా వైద్య అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య అన్నారు . టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం తేది 12 న జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో టీబి వ్యాధితో బాధపడుతున్న పదిమందికి 10 నిక్షయ్ పోషణ కిట్లను జిల్లా డాక్టర్ అప్పయ్య డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఇంచార్జ్ క్షయ నివారణ అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి గారు టీబీ పేషెంట్లకు పోషణ కిట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని, టీబి అంతంలో నిశ్చయ్ మిత్ర పాత్ర గుండెకాయ లాంటిది, టీబీ వ్యాధితో భాధ పడుతున్న వారికీ వారికి చికిత్స సమయంలో పోషణ సహకారంను అందించినట్లయితే



సమాజంలో క్షయ వ్యాధి నీ నియంత్రించడం సాధ్యముతుందని, టీబీ అంతశీ మనందరి పంతం కావాలని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించాలని దానికి అందరి సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాధవ రెడ్డి,టిబి కోఆర్డినేటర్లు కిరణ్ , నగేష్ సూపర్వైజర్ విజయ్ పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్‌లో విద్యార్థుల ప్రతిభకు పదును

## ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేసిన టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు

సుల్తానాబాద్, సెప్టెంబర్ 12(ప్రజా దర్బార్): విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ పోటీలు సుల్తానాబాద్‌లో ఉత్సాహంగా సాగాయి. పట్టణంలోని ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో శనివారం పెద్దపల్లి జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని నైపుణ్యాన్ని ప్రదర్శించారు.పోటీలను మండల ఎంఈఓ రాజయ్య, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, పీఈటీ కార్యదర్శి దాసరి రమేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే అవసరమని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు



పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారికి సరైన అవకాశాలు కల్పించాలని సూచించారు.టేబుల్ టెన్నిస్ పోటీల్లో విద్యార్థులు ఉత్కంఠభరితంగా తలపడ్డారు. ప్రతి పాయింట్ కోసం పోటీపడుతూ తమ ఆటతీరుతో ఆకట్టుకున్నారు. పోటీల అనంతరం విజేతలకు పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోదం అజయ్ బహుమతులు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల ఎస్‌జీఎఫ్ కన్వీనర్ తాండ్ర ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆసియా, సరస్వతి, ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్ సత్యనారాయణతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు


సూర్యాపేట జిల్లా /నాగారం ప్రజా దర్బార్ (సెప్టెంబర్ 12)మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్పీ కాలువ సమీపంలో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు నాగారం సర్కిల్ సిఐ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరుల సమావేశంలో హత్య కేసు వివరాలను వెల్లడించారు. డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బయ్యం యాకస్వామి (43)ని ఇంటి, భూ వివాదం నేపథ్యంలో ఈనెల--9వ తేదిన బయ్యం నవీన్ గొడ్డలితో యాకస్వామిపై దాడి చేయడంతో తలకు బలమైన గాయమై మృతిచెందాడు. కేసు దర్యాప్తులో లభించిన ప్రాథమిక ఆధారాలతో ఏ--1 బయ్యం నవీన్ తండ్రి అర్వపల్లి, ఏ--2 బయ్యం అర్వపల్లి తండ్రి చిన్న నర్సయ్య, ఏ--3 బయ్యం ధనమ్మ



భర్త అర్వపల్లిలు ముగ్గురు కలిసి మృతుడు యాకస్వామిపై దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో లభించిన ప్రాథమిక ఆధారాలతో వారిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. సంఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించడంతో పాటు, సంఘటనా స్థల పరిశీలన, పంచనామా, పోస్టుమార్టం తదితర చట్టపరమైన ప్రక్రియలను చేపట్టినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. నేరానికి పాల్పడిన వారిని చట్టం నుంచి తప్పించుకోనివ్వకుండా, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ చిరంజీవి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు పూర్వ వైభవం తీసుకురావాలి: వినాయక ఉత్సవ కమిటీ

వికారాబాద్ జిల్లాప్రతినిధి, సెప్టెంబర్11(ప్రజాదర్బార్) అనంతచతుర్దశి సందర్భంగా ఈ నెల 25న వికారాబాద్ పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వినాయక ఉత్సవ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు శనివారం వికారాబాద్ రామ మందిరంలో ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యుడు మాదవరెడ్డి, గౌరవ అధ్యక్షుడు చిగుళ్లపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ... వినాయక ఉత్సవాలకు పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. నిమజ్జన శోభాయాత్రను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ఈ నెల 25న సాయంత్రం 5 గంటల వరకు వికారాబాద్ కొత్తగంజ్‌లోకి వినాయక విగ్రహాల శోభాయాత్ర చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో పాటు మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సహకారం తీసుకుంటూ, పోలీసు అధికారులకు పూర్తి సహకారం అందించి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని తెలిపారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో వ్యవహరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వినాయక చవితి అనంతరం మరో సమావేశాన్ని ఏర్పాటు చేసి వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులను ఆహ్వానించి తదుపరి కార్యాచరణపై చర్చిస్తామని వెల్లడించారు. డీజే విషయంలో కూడా సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్



సుధాకర్ రెడ్డి, అర్చకులు కృష్ణ పంతులు, బీఆర్ఎస్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేణు, బీజేపీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అనిల్, నాయకులు శివరాజ్, ప్రశాంత్, యాష్కి శిరీష, సురేష్, మల్లికార్జున్, దత్తు, శ్రీధర్ రెడ్డి, మధుకర్, వివేకానందరెడ్డి, సురేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పంటకు నీరు విడుదల - రైతుల కళ్ళల్లో సంతోషం

ములుగు, సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్):ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక అన్నంపల్లి రైతుల పంటలు ఎండిపోతున్నాయని మంత్రి సీతక్క ను రైతులు కోరగా మంత్రి వెంటనే స్పందించారు.మంత్రి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనతో శనివారం దేవాదుల పైపులైన్ ద్వారా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి జగ్గన్నపేట పంచాయతీ పరిధిలోని అన్నంపల్లిలో నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రవి చందర్ మాట్లాడుతూరైతుల ఆవేదన చూసి సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నీటిని విడుదల చేపించారని, రైతుల కోసం సీతక్క ఎల్లప్పుడూ సేవలు చేస్తారని



అన్నారు.నీటి విడుదలతో సంతోషంలో స్వీట్లు పంచుకున్నరైతులు మంత్రి సీతక్కకు, ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తోటి రైతుల కోసం భూమినిచ్చిన భుక్య బిక్షపతిని శాలువాతో సత్కరించారు.

## ఎడతెరిపి లేని వర్షం - రైతన్న మొఖంలో చిరునవ్వు

గోవిందరావుపేట, సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్): నింగి చిల్లులు పడినట్లుగా గోవిందరావుపేట మండలంలో శనివారం ఏకధాటిగా రెండు గంటలపాటు వర్షం దం చికొట్టింది. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులతో ఎండిపోతున్న వరి చేలను చూసి దిగులు చెందుతున్న రైతన్న మోములో ఈ వాన చిరునవ్వు తెప్పించింది.గత కొద్ది రోజులుగా ముసురు లేక పంటలు ఎండిపోతున్న తరుణంలో కురిసిన ఈ వర్షం రైతులకు వరంగా మారింది. పొలాల్లోకి వరద నీరు చేరడంతో వరి చేలకు జీవం వచ్చిందని రైతులు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు. ఈ వానతో కనీసం పదిహేను రోజులపాటు పంటకు ఢోకా లేదని, చేలు పచ్చగా ఉంటాయని అంటున్నారు.మండలంలో ఇలానే మరో మూడు రోజులు వర్షం కురిస్తే చెరువులు, కుంటలు నిండి భూగర్భ జలాలు పెరిగి, రెండు పంట లకు నీటికొరత తీరుతుందని రైతులు ఆశిస్తున్నారు. వరుణు డు ఇలాగే కరుణించాలని రైతులు కోరుకుంటున్నారు.

## మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా వల్లాల సదానందం

హన్మకొండ(ప్రజాదర్బార్)12 సెప్టెంబర్ :గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గోపాల్‌పూర్‌కు చెందిన వల్లాల సదానం దం నియమితులయ్యారు. శనివారం జరిగిన హనుమ కొండ జిల్లా కమిటీ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. యాభై ఏళ్లు నిండిన గీత కార్మికులకు తక్షణమే ప్రభుత్వ పెన్షన్ అమలు చేయాలని, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని నాయకులు ఈ వేదికగా డిమాండ్ చేశారు. సామాజిక, రాజకీయ అభివృద్ధికి కులస్తులంతా ఐక్యంగా సాగాలని పిలుపునిచ్చారు. బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సా, సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధి రాములు, జిల్లా అధ్యక్షుడు తోటకూరి రాందాస్ తదితరులకు నూతన కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు.



# సంప్రదాయాన్ని కాపాడుతూ ప్రకృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలి

### -ఉప్పల్ ఎమ్మెల్యే ఎప్త్రబండారి లక్ష్మారెడ్డి-ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ-పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ లక్ష్యంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ




(ప్రజాదర్బార్ /ఉప్పల్) ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావం॑ణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ లక్ష్యంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చన్నారు. సంప్రదాయాన్ని కాపాడుతూ ప్రకృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. యువత, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాలు, పర్యావరణ హిత గణేష్ ఉత్సవాలలో భాగస్వాములు కావాలని సూచించారు.కార్యక్రమంలో టియుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకటరామిరెడ్డి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి.తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సాగర్, ఉపాధ్యక్షులు ఏ.వి.శ్రీధర్ రావు, కె.నరోత్తం రెడ్డి, కోశాధికారి గుత్తి శేఖర్, సంయుక్త కార్యదర్శి డి.రాజు, సీనియర్ జర్నలిస్టులు కొలనుపాక చంద్రమౌళి, పి.మహేందర్ రెడ్డి, మండల శ్రీశైలం తదితర జర్నలిస్టులు గణేష్ ఉత్సవ నిర్వాహకులు, బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

## --76 దేవరకద్ర నియోజకవర్గ అధికారులతో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమీక్ష

దేవరకద్ర, సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్): ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల మధుసూదన్ నాయక్ 76- దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితాను దోషరహితంగా పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్-2026) ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. 76- దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్.ఐ.ఆర్- 2026 కార్యక్రమం పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాల పరిశీలనను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్దేశిత గడువులోగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో గుర్తించిన వ్యత్యాసాలు అన్ మేనడ్ ఓట్లు, ఇతర మార్పులకు సంబంధించి అవసరమైన నోటీసులను సంబంధిత ఓటర్లకు వెంటనే అందజేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. క్షేత్రస్థాయి విచారణలను పారదర్శకంగా నిర్వహించి నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు. పత్రం- 6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు పత్రం - 7 ద్వారా తొలగింపులు ఆక్షేపణలు పత్రం -8 ద్వారా మార్పులు సవరణలకు అందిన దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రత్యేక ప్రచార దినాలలో స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. సెప్టెంబర్ 12వ తేదీతో ప్రత్యేక ప్రచార దినాలు ముగిసిన నేపథ్యంలో ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల నుంచి స్వీకరించిన దరఖాస్తులు అభ్యర్థనలు సవరణలకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక ప్రచార దినాలలో స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించాలని సూచించారు. బి.ఎల్.ఓ సూపర్వైజర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ బి.ఎల్.ఓ.లు నిర్వహించిన పనులను క్రాస్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలన దరఖాస్తుల పరిష్కారం తదితరాంశాలలో ఎలాంటి పొరపాటు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల విధులలో అలసత్వం లేదా నిర్లక్ష్యం వహించే వారిపై



నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి: 18 ఏళ్లు నిండిన అర్హులైన యువతతో పాటు ఓటర్లందరూ తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. ఓటర్ల వివరాలలో ఏవైనా తప్పులు మార్పులు ఉన్నట్లయితే సంబంధిత అధికారులు ఎన్నికల సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. కొత్త ఓటర్ నమోదు పేరు తొలగింపు లేదా వివరాల సవరణకు సంబంధించి పత్రం ఆరు పత్రం- 7, పత్రం- 8 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆన్ లైన్ లో కూడా సంబంధిత దరఖాస్తులను సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు. దోష రహితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అధికారులు ఎన్నికల్లో సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, ఓటర్లు కూడా తమ వివరాలను సరిచూసుకొని సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి మధుసూదన్ నాయక్ కోరారు.

# ఎస్.ఐ.ఆర్ 2026 ప్రత్యేక ప్రచార దినం సందర్భంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

## -- ఎస్.ఐ.ఆర్-2026 ప్రత్యేక సమగ్ర సవరణలు భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినం సందర్భంగా కౌకుంట్ల సీసీ కుంట దేవరకద్ర మండలాలలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



(ప్రజాదర్బార్/ దేవరకద్ర/ మహబూబునగర్) ఎస్.ఐ.ఆర్-2026 ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కౌకుంట్ల సీ.సీ. కుంట, దేవరకద్ర మండలాలలోని పలు పోలింగ్ కేంద్రాలను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కౌకుంట్ల మండలం పుట్టపల్లి గ్రామం లోని పోలింగ్ కేంద్రం నెంబర్ 150, కౌకుంట్ల గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 157,158,159,160 లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే చిన్న చింతకుంట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 208,209,210,211,212,213 లను సందర్శించి అక్కడ ఎస్.ఐ.ఆర్- 2026 కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఎన్నికల సంబంధిత కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. అదేవిధంగా దేవరకద్ర మండలంలోని చిన్న రాజమూర్ గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు 133,134 లను సందర్శించి ఎస్.ఐ.ఆర్ - 2026 ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లు ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను పక్కాగా కల్పించాలని అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్- 2026 ప్రత్యేక ప్రచార దినాన్ని సమర్థవంతంగా నిర్వహించి అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటర్ల జాబితాలో నమోదయాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దార్లు/ ఏ.ఈ.ఆర్.ఓ లు, డిప్యూటీ తహసిల్దార్లు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, బి.ఎల్.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు..మేమే లోకల్...

హైదరాబాద్, : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమం సందర్భంగా అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అలిగి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ముఖ్య అతిథి అయిన దానం రాకుండానే అధికారులు లక్కీ డ్రా నిర్వహించడంతో అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఆ వ్యవహారంపై మీడియా సమావేశం ఏర్పాటు చేసిన దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాత బస్తీ ఎమ్మెల్యేల లాగా అధికారులపై దాడి చేస్తేనే వారు మాట వింటారు అంటే అలా చేయడానికి రెడీ అని ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. అంతేకాదు, ప్రభుత్వ అధికారులను కొట్టడం తనకు కొత్తేమీ కాదని, అది తనకు అలవాటేనని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. గతంలో ఒక ప్రభుత్వ అధికారిని కొట్టి జైలుకు కూడా పోయానని మీడియా ముందే ఆయన వ్యాఖ్యానించడం విశేషం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని, లబ్ధిదారుల జాబితాలో తన నియోజకవర్గం వారు కాకుండా బయటివారు ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్ తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ఆయన అన్నారు. ఆయన వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తానని, అసెంబ్లీలో కూడా ఈ వ్యవహారం గురించి ప్రస్తావిస్తానని చెప్పారు. రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అధికారులు ప్రోటోకాల్ పాటించాలని అన్నారు. అధికారులు వస్తుంటారు పోతుంటారు? దానం నాగేందర్ లోకల్ అంటూ ఇడియట్ లో రవితేజ మాదిరి డైలాగ్ చెప్పారు

# ఎస్ ఐ ఆర్ కార్యక్రమం లోని ప్రత్యేక ప్రచార దినం లో భాగంగా చేపడుతున్న కార్యకలాపాలను నిబంధనల ప్రకారం సమర్ధవంతంగా నిర్వహించాలి

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ-ఎస్ ఐ ఆర్ 2026 కార్యక్రమం లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినం కార్యక్రమాల సందర్భంగా గంగాపూర్ గ్రామంలోని 208,209,210,211, గొల్లపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 121,122,123 లను అదనపు కలెక్టర్ హరిప్రియ సందర్శించారు.**




(ప్రజాదర్బార్/ మహబూబునగర్ రూరల్) మహబూబ్ నగర్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్, 75- జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి(ఈ. ఆర్.ఓ) జె.ఎల్.బి. హరిప్రియ శనివారం జడ్చర్ల మండలంలోని గంగాపూర్ గొల్లపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎస్.ఐ.ఆర్-2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినం కార్యక్రమాల సందర్భంగా గంగాపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 208,209,210,211, గొల్లపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు121, 122,123 లను అదనపు కలెక్టర్ సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నోటీ సు, డిస్క్ డిస్క్రి పెన్సిస్ నో మ్యాపింగ్ కు సంబంధించిన పత్రాలు రికార్డులను పరిశీలించి వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రత్యేక ప్రచార దినోత్సవం లో భాగంగా చేపడుతున్న కార్యకలాపాలను ఎన్నికల నిబంధనల ప్రకారం సమర్ధవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఓటర్ కు సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల తహసిల్దార్ /ఏ.ఈ.ఆర్.ఓ నర్సింగరావు డిప్యూటీ తాసిల్దార్ (ఎన్నికలు) జడ్చర్ల పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను తయారు చేసిన తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మహిళలు



మహబూబునగర్, సెప్టెంబర్ 12(ప్రజాద ర్బార్): తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు(మహబూబ్నగర్)వినాయక చవితి సందర్భంగా ఈకో- క్లబ్ తరఫున మట్టి వినాయకుల ప్రతిమలను విద్యార్థినులు తయారు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ యువజన కేంద్రం మై భారత్ కన్వీనర్ కోటా నాయక్, యూత్ ఐకాన్ రాజేందర్ గౌడ్, అనిల్ లు కళాశాలకు విచ్చేసి విద్యార్థినులు తయారు చేసిన మట్టి వినాయకులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ద బహుమతులను ప్రధానం చేశారు .దీంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ,వైస్ ప్రిన్సిపల్ అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో 32 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## 32 కుటుంబాలకు మొత్తం18,64,400 విలువైన ఫండ్ విడుదల

**-చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్, సెప్టెంబర్ 12(ప్రజా దర్బార్): ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందు మూల పరమేశ్వర్ రెడ్డి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు విడుదల అయ్యాయి వివిధ డివిజన్లకు చెందిన మొత్తం 32 పేద మధ్యతరగతి కుటుంబాలకు 18,64,400 రూపాయల విలువ గల చెక్కులను శుక్రవారం మందుమూల పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్యం చేయించుకునే పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు.ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

కష్ట కాలంలో తమకి అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మందమల్ల పరమేశ్వర్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొజ్జ సంతోష్ కుమార్ మీర్పేట్ కైలాసగిరి హెచ్ బి కాలనీ-47, 500 రూపాయలు, లక్కాకుల స్వప్న( న్యూ రామ్ నగర్ కాలనీ ఉప్పల్) 60,000 రూపాయలు, ముత్తయ్య( న్యూ విజయపురి కాలనీ ఉప్పల్) 60,000 రూపాయలు,

నర్సం పద్మారాణి( కురుమ నగర్ ఉప్పల్) 46,000 రూపాయలు, చింతల యాదగిరి (బాలాజీ నగర్ రామంతపూర్) 60,000 రూపాయలు, గౌస్( బాలాజీ నగర్ రామంతపూర్) 60,000 రూపాయలు, బోయిని సాయి( చిలుక నగర్ ఉప్పల్) 60,000 రూపాయలు, పిన్నింటి బాలమణి( కుమ్మరి బస్తి ఉప్పల్) 35,000 రూపాయలు, ఎం డి అక్రమ్ హుస్సేన్( భరత్ నగర్ ఉప్పల్) 60,000 రూపాయలు, జీవన్ కుమార్ (చుక్క గాంధీనగర్ ఉప్పల్) 12,000 రూపాయలు, కేసారం శ్రీనివాస్( కుషాయిగూడ ఉప్పల్) 60,000 రూపాయలు, కంచి బొట్ల నాగసుధ( మారుతి నగర్ కాప్రా) 60,000 రూపాయలు, తేజస్వి శాఖ( భరత్ నగర్ ఉప్పల్) 37,000 రూపాయలు, సల్ల వికాస్( చిలుక నగర్ ఉప్పల్) 18,000 రూపాయలు, మారు బుట్ల వెంకాప్ర( జై జవాన్ కాలనీ కాప్రా) 42,500 రూపాయలు, కోట ధనరాజ్( రాఘవేంద్ర నగర్ ఉప్పల్) 1,22,400 రూపాయలు, దర్పనేని బ్రహ్మ ప్రకాష్( ఆకుల నారా యణ కాలనీ సైనిక్ పూరి) 1,40,000 రూపాయలు, జిట్టా మౌనిక (వాసవి నగర్ రామంతపూర్) 60,000 రూపాయలు, వట్టి రాజేంద్రప్రసాద్ రెడ్డి( బాపునగర్ అంబర్పేట్) 60,000 రూపాయలు, బాయికాడి మమత( గాంధీనగర్ కాప్రా) 25,000 రూపాయలు, చిరాకుల సురేష్ గౌడ్( వెంకట్ రెడ్డి నగర్ రామం తపూర్, మోతుకుపల్లి కొండల్ రెడ్డి( చేగుంట మెదక్) 15000 రూపాయలు, చింతల నవీన్ కుమార్ (వెంక ట్ రెడ్డి నగర్ రామంతపూర్) 60,000 రూపాయలు, మహమ్మద్ రషీద్ ఖాన్( అన్నపూర్ణ కాలనీ ఉప్పల్) 60,000 రూపాయలు, సి హెచ్ మాధవి (బాలాజీ నగర్ రామంతపూర్)47,500 రూపాయలు, మహ మ్మద్ అబ్దుల్ సమీర్( రవీంద్ర నగర్ అప్పిగూడ) 29000 రూపాయలు, మారం సుగుణమ్మ( బీరప్ప గడ్డ ఉప్పల్) 47,500 ,కుంట్ల ఆదిరెడ్డి (విజయపురి కాలనీ ఉప్పల్) 1,80,000, గజ్వేల్లి రాంరెడ్డి( కిష్టారెడ్డి కాలనీ ఉప్పల్) 60,000, దోమ అరుణ(గణేష్ నగర్ ఉప్పల్) 60,000, శ్రీకాంత్ పి( శాంతినగర్ ఉప్పల్) 60,000, పి.మహేశ్వరరావు( కాప్రా ఉప్పల్) 60,000 రూపాయల చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ పాఠశాలలా కబళించే స్కూళ్లా

**హైదరాబాద్, :** ఉత్తమమైన విద్య అందుతుందని.. ఉపాధ్యాయులు మెరుగ్గా బోధన చేస్తారని.. తమ పిల్లలు ప్రయోజకులవుతారని చాలామంది తల్లిదండ్రులు కార్పొరేట్ పాఠశాలలకు పంపిస్తుంటారు. అప్పులు తెచ్చి అయినా సరే తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తుంటారు.ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సదుపాయాలు ఉండవని.. ఉపాధ్యాయులలో జవాబుదారితనం కనిపించదని.. పిల్లలకు సక్రమమైన విద్య అందదని భావించే తల్లిదండ్రులు.. తమ స్తోమతకు మించినా సరే పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పిస్తుంటారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని కాపాడి.. విద్యార్థులకు ఉత్తమమైన విద్య అందించి.. మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. తల్లిదండ్రుల నుంచి లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ.. విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి.యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారుతుంది. పైగా ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాల్సిన చోట దారుణంగా వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ నగరానికి దగ్గరలో ఉన్న దమ్మాయిగూడ లో శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల మధ్య ర్యాగింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఒక పదవ తరగతి విద్యార్థిని తోటి విద్యార్థులు కర్రలతో కొట్టారు. బూటు కాళ్లతో తన్నారు.. ఈ విషయం ఆ విద్యార్థి తల్లిదండ్రుల పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. తోటి విద్యార్థుల దాడిలో గాయపడిన అభిషేక్ అనే విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరోవైపు ఈ వ్యవహారాన్ని ఆసుపత్రి యాజమాన్యం మరో విధంగా చిత్రీకరించడం మొదలుపెట్టింది. ఆ విద్యార్థి మెట్లపై నుంచి పడినట్టు చెబుతోంది. వాస్తవానికి విద్యార్థుల

### కృష్ణపట్నం రేవు మరియు ముఖ్యమైన

# రైల్వే స్టేషన్లను తనిఖీ చేసిన ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్

## దక్షిణ కోస్తా రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వినీత్ కుమార్ శుక్రవారం నాడు కృష్ణపట్నం రేవు తో పాటు ముఖ్యమైన రైల్వే స్టేషన్ల తనిఖీ

(ప్రజాదర్బార్ /విజయవాడ) దక్షిణ కోస్తా రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్ మేనేజర్ వినీత్ కుమార్ శుక్రవారం(11.09.2026) కాదని కృష్ణపట్నం రేవు తో పాటు ముఖ్యమైన రైల్వే స్టేషన్లను తనిఖీ చేశారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, భద్రత, కార్గో కార్యకలాపాల పటిష్టత గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణపట్నం ఓడరేవు పరిసర ప్రాంతాల అభివృద్ధి రైల్వే కార్యకలాపాల స్థితిగతులు అభివృద్ధి అలాగే సరుకు రవాణా అవకాశాలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.






కృష్ణపట్నం ఓడరేవు సీఈఓ జగదీష్ పటేల్ తో అనేక విషయాల గురించి చర్చించారు. ఓడరేవు రైల్వే కార్యకలాపాల స్థితిగతులు భవిష్యత్తులో తీసు పోబోయే చర్యలు తదితర అంశాలను గురించి చర్చించారు. సరుకు రవాణా అవకాశాలు ఇతర అంశాల ను వీలైనంత అభివృద్ధి చేయాలనే విషయంపై ఇరువురు అధికారులు క్షుణ్ణంగా చర్చించారు. రైలు కార్యకలాపాల అభివృద్ధి, స్టేషన్ల అభివృద్ధి సరకు రవాణా అభివృద్ధి విషయంలో తీసుకోబోయే చర్యల గురించి చర్చించారు. కృష్ణపట్నం ఓడరేవు ప్రస్తుతం ఆరు మేకనైజడ్ బెర్త్ లు కలిగి ఉండగా దానిని మరింత విస్తృత పరిచేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఒక్కో విజిల్ ఒక లక్ష టన్నుల కార్గో ను తీసుకు వెళ్లే సామర్థ్యం కలిగి ఉన్నాయని అన్నారు ఈ సంవత్సరం రైల్వే ద్వారా 25 మిలియన్ ఙష్ఘ్'ం సరుకు లోడింగ్ చేసి రవణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గత సంవత్సరం రైల్వే ద్వారా 22.7 మిలియన్ టన్నుల సరుకు రవాణా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా మున్సిపల్ చీఫ్ ఆపరేషన్ మేనేజర్ వినీత్ కుమార్ మనుబోలు కృష్ణపట్నం నిడుగుంట పాలెం మరియు రాపూర్ రైల్వే స్టేషన్లను తనిఖీ చేశారు. ముఖ్యంగా సరుకు రవాణా షెడ్లను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. రైలు కళా పాలలో తీసుకుంటున్న?? భద్రతా చర్యలు సిబ్బంది భద్రతపై తీసుకుంటున్న చర్యల గురించి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రైలు కలపాల నిర్వహణ భద్రతపై అనేక సూచనలు చేశారు.

# డబుల్‌డెక్ కారిడార్ డీపీఆర్ రెడీ

**హైదరాబాద్, :** హైదరాబాద్?ముంబయి జాతీయ రహదారిలో చందానగర్?గంగారం వద్ద ఫ్లైఓవర్‌పై మెట్రో వయాడక్ట్ ఉండేలా డబుల్‌డెక్ డిజైన్‌ను ఔఊంఎ, ఊఓఖీఐ సంయుక్తంగా ఖరారు చేశాయి. మియాపూర్?పటాన్‌చెరు మెట్రో విస్తరణతో సమన్వయం చేసేందుకు ఈ నమూనాను ప్రతిపాదించారు. మరోవైపు ఎల్బీనగర్?హయత్‌నగర్ లోనూ డబుల్‌డెక్ నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి కోరుతున్నారు. అయితే అక్కడ మెట్రో అలైన్‌మెంట్ ఇప్పటికే సర్వీస్ రోడ్డు వెంట ఖరారై,డీపీఆర్ కేంద్రానికి చేరడంతో మార్పులు చేస్తే ఆలస్యం, వ్యయం పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలో రోడ్డు, మెట్రో మౌలిక వసతులను సమన్వయంతో అభివృద్ధి చేసేందుకు మరో కీలక అడుగు పడింది. నగరం నుంచి ముంబయి వైపు వెళ్లే జాతీయ రహదారి మార్గంలో చందానగర్?గంగారం ప్రాంతం వద్ద డబుల్‌డెక్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్‌ను జాతీయ రహదారుల సంస్థ, హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ సంయుక్తంగా ఖరారు చేసినట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒకే కారిడార్‌లో రహదారి ఫ్లైఓవర్‌తో పాటు దాని పైన మెట్రో వయాడక్ట్ నిర్మించేలా డిజైన్ రూపొందించారు. ప్రస్తుతం మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు మెట్రోరైలు విస్తరణకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఇదే మార్గంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు జాతీయ రహదారుల సంస్థ ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని చేపడుతోంది. ఒకే ప్రాంతంలో భవిష్యత్తులో రోడ్డు ఫ్లైఓవర్, మెట్రో మార్గాలను వేర్వేరుగా నిర్మిస్తే భూసేకరణ, స్థల లభ్యత, నిర్మాణ వ్యయం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీంతో రెండు ప్రాజెక్టులను సమన్వయం చేసి డబుల్‌డెక్ రూపంలో నిర్మించాలనే ఆలోచనకు ప్రాధాన్యం లభించింది. ఫ్లైఓవర్ నిర్మించాల్సిన ప్రాంతాల్లో భవిష్యత్తులో మెట్రో విస్తరణ ఉంటే ముందుగానే డబుల్‌డెక్ నమూనాను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గతంలో సూచించారు. కింద రహదారి వాహనాల కోసం ఫ్లైఓవర్, దాని పైన మెట్రో వయాడక్ట్ ఉండే విధంగా ఈ నిర్మాణం ఉంటుంది. నాగ్‌పుర్‌లో ఇలాంటి డబుల్‌డెక్ కారిడార్‌ను దేశంలోనే తొలిసారిగా నిర్మించారు. ఒకే మార్గంలో రెండు రవాణా వ్యవస్థలకు స్థలం కల్పించడం ద్వారా భూసేకరణ అవసరాన్ని తగ్గించడంతో పాటు నగరాల్లో పరిమిత స్థలాన్ని సమర్థంగా వినియోగించుకోవచ్చన్నది ఈ నమూనా ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ మార్గంలోనూ డబుల్‌డెక్ నిర్మించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టుబడుతున్నారు. అయితే చందానగర్?గంగారం మార్గంతో పోలిస్తే ఇక్కడ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఎల్బీనగర్?హయత్‌నగర్ మెట్రో విస్తరణకు సంబంధించిన అలైన్‌మెంట్‌ను ఇప్పటికే సర్వీస్ రహదారి వెంబడి ప్రతిపాదించారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఇప్పుడు ఈ అలైన్‌మెంట్‌ను మార్చి ఫ్లైఓవర్‌పై మెట్రోను ఏర్పాటు చేసేలా డబుల్‌డెక్ నమూనాను అమలు చేస్తే ఇప్పటికే సిద్ధం చేసిన డీపీఆర్‌లో మార్పులు చేయాల్సి ఉంటుంది. డీపీఆర్‌లో మార్పులు, కొత్త డిజైన్, సాంకేతిక పరిశీలనలు, అనుమతుల ప్రక్రియ కారణంగా ప్రాజెక్టు అమలులో జాప్యం జరిగే అవకాశం ఉందని మెట్రోరైలు అధికారులు మంత్రికి వివరించినట్లు సమాచారం. అదనంగా నిర్మాణ వ్యయం కూడా పెరిగే అవకాశముందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన మెట్రో అలైన్‌మెంట్‌ను కొనసాగిస్తే పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని వారు సూచించినట్లు తెలిసింది. మరోవైపు హైదరాబాద్ మెట్రో రెండోదశకు కేంద్ర అనుమతులు త్వరలో వచ్చే అవకాశం ఉందన్న ఆశాభావం ప్రభుత్వ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మరో రెండు నెలల్లో రెండోదశకు సంబంధించిన అనుమతులు వస్తాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆశాభావం వ్యక్తం చేసిన నేపథ్యంలో, మెట్రో మార్గాల తుది అలైన్‌మెంట్, ఫ్లైఓవర్లతో సమన్వయం వంటి అంశాలు కీలకంగా మారాయి. భవిష్యత్తులో ట్రాఫిక్ పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని రహదారి, మెట్రో ప్రాజెక్టులను సమగ్రంగా ప్రణాళిక చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు

